క్లుప్తంగా

నేడు నేదురుమల్లి రాక

వెంకటగిరి: తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి గురువారం సాయంత్రం 4గంటల నుంచి వెంకటగిరిలోని ఆయన నివాసంలో పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటారని ఆయన కార్యాలయ వర్గాలు బుధవారం ఓ ప్రకటనలో తెలిపాయి. వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

పారదర్శకంగా సామాజిక తనిఖీలు

సైదాపురం: మండలంలో జరిగిన ఉపాధి పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక తనిఖీలను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఏపీడీ శ్రీహరిరెడ్డి పేర్కొన్నారు. సైదాపురంలో బుధవారం సామాజిక తనిఖీ బృందం సభ్యులతో పాటు, ఉపాధి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పనుల్లో అక్రమాలకు పాల్పడి ఉంటే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, ఏపీఓ మురళి పాల్గొన్నారు.

ఎన్‌బీకేఆర్‌లో క్యాంపస్ సెలక్షన్స్



మాట్లాడుతున్న సీఐఓ ఫ్రాన్కయిస్ విల్లియాన్

కోట: విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో బుధవారం బ్యూరో వెరిటాస్ అనే బహుళజాతి సంస్థ క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించింది. నోయిడా నుంచి సంస్థ ప్రతినిధులతో పాటు ప్యారిస్ నుంచి సంస్థ సీఐఓ ఫ్రాన్కయిస్ విల్లియాన్ ఎన్‌బీకేఆర్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా సంస్థ పురోగతిని వివరించారు. ఎన్‌బీకేఆర్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుని విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు టెక్నికల్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, సంస్థ హెచ్‌ఆర్ మేనేజర్ షర్మిలాఠాగూర్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కిషంధర్ పాల్గొన్నారు.

కోడి పందెం స్థావరాలపై దాడులు

కోట: మండలంలోని కొత్తపట్నం అటవీప్రాంతంలో కోడిపందెం స్థావరాలపై బుధవారం పోలీసులు దాడులు చేశారు. దాడిలో నలుగురిని అరెస్ట్ చేశారు. 9 ద్విచక్ర వాహనాలు, రూ.750 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ పుల్లారావు తెలిపారు.

పెరటికోళ్ల పెంపకంతో లాభాలు

వెంకటగిరిరూరల్: పెరటికోళ్లు పెంచుకుని వాటి ఉత్పత్తులతో ఆదాయం బాట పట్టవచ్చునని పశుసంవర్థకశాఖ ఏడీ స్వామిబాబు పేర్కొ న్నారు. స్థానిక కృషివిజ్ఞాన కేంద్రంలో బుధవారం మహిళలకు పెరటికోళ్ల పెంపకంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ పెరటికోళ్ల పెంపకాన్ని శాస్త్రీయపద్ధతిలో అనుసరిస్తే అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. కోడి పిల్ల దశ నుంచి గుడ్డు పెట్టే వరకు పలు రకాల టీకాలు, మందులను కాలానుగుణంగా వేసుకోవాలని సూచించారు. కృషివిజ్ఞాన కేంద్రం ప్రధానశాస్త్రవేత్త డాక్టర్ బి గోవిందరాజులు, కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ పి నాగార్జునరెడ్డి, డాక్టర్ విజయశ్రీ, తిరుపాల్, రాజీవన పాల్గొన్నారు.

ఓర్వలేక చంద్రబాబు అసత్య ఆరోపణలు

గూడూరు: జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలను చూసి, ఓర్వలేక చంద్రబాబు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మగ్దూం మొహిద్దీన్ పేర్కొన్నారు. పట్టణంలోని పెద్ద మసీదు వీధిలోని మైనార్టీ కార్యాలయంలో ఆయన మైనార్టీ నేతలతో కలిసి బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ బాబు కుట్రలు, కుతంత్రాలు చేసినా రాష్ట్ర ప్రజలు వాటిని నమ్మరన్నారు. జిల్లా కార్యదర్శి ఎస్‌కే కాలేషా, ఆల్తాఫ్, బాబు, కరీముల్లా, ఖాదర్‌బాషా, నారాయణ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



లబ్ధిదారులకు బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి

నాయుడుపేటటౌన్: కులమత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నాయుడుపేట మున్సిపాలిటీ బీఎంఆర్ నగర్ సచివాలయ పరిధిలో జరిగింది. ఎమ్మెల్యేకు కర్పూర హారతులు పట్టి ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి బుక్‌లెట్‌లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం జగనన్నకు ప్రజలు అండదండలు అందించి మళ్లీ ఆదరించాలని కోరారు. ఎమ్మెల్యే దృష్టికి తెచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అమరాగార్డెన్ వీధిలో ఎమ్మెల్యే ఓ దుకాణంలో మాస్టర్ అవతారమెత్తి దోశలు వేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యంరెడ్డి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణారెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, కలికి మాధవరెడ్డి, బైనా మల్లికార్జునరెడ్డి, కటకం జయరామయ్య, గంధవళ్లి సిద్ధయ్య, కె.చెంచయ్య, దారా రవి, చదలవాడ కుమార్, ఏ.బాబు, పి. రాహుల్, కౌన్సిలర్లు కె.అశోక్‌కుమార్, బంగారు బాబు, షేక్ షబ్బీర్ పాల్గొన్నారు.

మోడల్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దేలా అభివృద్ధి

నాయుడుపేట, సూళ్లూరుపేట మున్సిపాలిటీలను మోడల్ మున్సిపాలిటీలుగా తీర్చే దిద్దేలా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. నాయుడుపేట పట్టణ నడిబొడ్డున ఉన్న గాంధీపార్కులో నూతనంగా రూ.25 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణలను బుధవారం ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక కలిసి స్విచ్ ఆన్‌చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం



జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ

- జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

గూడూరు: గూడూరు జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఎంతో ప్రాధాన్యత కలిగిన పాఠశాలని, అలాంటి పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని హైస్కూల్ రోడ్డులోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమెను వైఎస్సార్‌సీపీ నేతలు, హెచ్‌ఎం రవూఫ్ ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం శిథిలావస్థలో ఉన్న ల్యాబ్ భవనాలను పరిశీలించారు. వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆమె మాట్లాడుతూ గూడూరు జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఏర్పాటై వందేళ్లు అయ్యిందన్నారు. ఈ పాఠశాల ఎంతో ఘన చరిత్ర కలిగినదని ఆమె తెలిపారు. ఈ పాఠశాలను జెడ్పీ నిధులతో అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని తెలిపారు. అలాగే ఈ పాఠశాలలో చదివిన పూర్వవిద్యార్థులు పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ రూరల్ మండల అధ్యక్షుడు మల్లు విజయ్‌కుమార్‌రెడ్డి, ఊటుకూరు మహేంద్రరెడ్డి, పూర్వవిద్యార్థులు మనపాటి రవీంద్రబాబు, ఉమాశంకర్, దేవానంద్, సురేంద్రరెడ్డి, సునీల్ పాల్గొన్నారు.

సంక్రాంతికి సంజీవన్న కానుక అందజేత

- కేసీఎన్‌గుంటలో ఇంటింటికీ పంపిణీ



కానుకను అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి

సూళ్లూరుపేట: సూళ్లూరుపేట మండలం కేసీఎన్ గుంట సర్పంచ్ జెట్టి దేవసేన–జెట్టి వేణు దంపతులు గ్రామంలో వున్న 400 ఇళ్లకు సంక్రాంతి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవన్న కానుక కింద బుధవారం చీర, లుంగీ, పండ్లు, అరిసెలు, లడ్లతో పాటు జంతికలతో కూడిన కిట్లను అందజేశారు. దావాదిగుంట, కేసీఎన్‌గుంట, చెరువు కండ్రిగ గ్రామాల్లో రూ.2వేలు విలువ చేసే కిట్లను ఎమ్మెల్యే కిలివేటి చేతులమీదుగా అందజేశారు. ఎమ్మెల్యే కిలివేటి మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి మంచి కార్యక్రమాలను చేయడం శుభపరిణామమని ఈ సందర్భంగా సర్పంచ్ దేవసేన, వేణులను అభినందించారు. మండలాధ్యక్షుడు అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చిని సత్యనారాయణ, నేతలు రామాంజనేయులు, రామకృష్ణారెడ్డి, కృపాకర్‌రెడ్డి, బాబురెడ్డి, మురళి, దినేష్ కుమార్, నిఖిల్‌రెడ్డి, హరి, హనుమంతరావు, మల్లిరెడ్డి పాల్గొన్నారు.

విద్యతో ఉన్నత శిఖరాలు

ఓజిలి: క్రమశిక్షణతో కూడిన విద్యతో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తహసీల్దార్ లాజరస్ అన్నారు. చిలమానుచేను ఉన్నత పాఠశాలలో క్రీడా సామగ్రి, ల్యాబ్‌మెటీరియల్స్, లేబొరేటరీ టెబుళ్లను వైఎస్సార్‌సీపీ నేత బచ్చల రవీంద్రర్‌రెడ్డి బుధవారం అందజేశారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం రూ.10 లక్షల విలువ చేసే సామగ్రిని గున్నం సేవా ట్రస్ట్ నిర్వాహకులు గున్నంరెడ్డి రాధారెడ్డి, మధుసూదన్‌రెడ్డి వితరణ చేశారు. అనంతరం పాఠశాలలో 100 మొక్కలను నాటారు. ఎంఈఓ శైలజ, హెచ్‌ఎం అనుసూయ, పీఈటీ జమీలా, ఎంపీటీసీ సభ్యులు ప్రసాద్‌రాజు, దామోదర్‌రాజు, వెంకటరమణ రాజు, ఏఎంసీ డైరెక్టర్ సుబ్బరాయులు పాల్గొన్నారు.

పథకాలు అర్హులందరికీ అందాలి



మాట్లాడుతున్న ఎంపీపీ విజయలక్ష్మి

చిట్టమూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా అధికారులు కృషిచేయాలని ఎంపీపీ సన్నారెడ్డి విజయలక్ష్మి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ శాఖల పనితీరును సమావేశంలో వివరించారు. జెడ్పీటీసీ సభ్యుడు చిప్పల వెంకటయ్య మాట్లాడుతూ మండలంలో గ్రామాలకు, ప్రజలకు ఉపయోగపడని ఉపాధి పనులు చేస్తున్నారని ఏపీఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే మండల మీట్‌కు పలు శాఖల అధికారులు గైర్హాజరుపై మండిపడ్డారు. వైస్ ఎంపీపీ బీవీ రమణయ్య మాట్లాడుతూ కొత్తగుంట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలోని ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని సంబంధిత అధికారులు ఆక్రమణదారులకు నోటీసులు అందజేసి ఆక్రమణలు తొలగించాలని కోరారు. వైస్ ఎంపీపీలు బీవీ రమణయ్య, రాయపు సుబ్బమ్మ, కోఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్ సాహెబ్, ఇన్‌చార్జి తహసీల్దార్ యువరాజ్, ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఎస్పీ

గూడూరు: ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యతనిస్తోందని, ప్రతిఒక్కరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ప్రణాళికాబద్ధంగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మినీ గురుకులంలో శ్రీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీఎస్పీ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులను డీఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఒకే నెలలో జన్మించిన విద్యార్థినులకు సామూహిక జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. సమితి అధ్యక్షుడు శ్యాంయాదవ్, సీఐ వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నేతలు ఆదూరు రత్నం, ప్రిన్సిపల్ మేరి పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్‌తో చట్టపరమైన భద్రత

చిల్లకూరు: భూములు క్రయ విక్రయాలు జరిపిన సమయంలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుంటే చట్టపరమైన భద్రత ఉంటుందని గూడూరు సబ్ రిజిస్ట్రార్ రోహిణి తెలిపారు. ముత్యాలపాడు సచివాలయం వద్ద గ్రామస్తులు, రైతులకు బుధవారం రిజిస్ట్రేషన్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ శనగా హరిత, పంచాయతీ కార్యదర్శి రవి పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలి



సమీక్షలో మాట్లాడుతున్న అడిషనల్ డీఎంహెచ్‌ఓ

కోట: చిట్టేడు పీహెచ్‌సీని బుధవారం అడిషనల్ డీఎంహెచ్‌ఓ తిరుపతి డాక్టర్ అరుణసులోచనదేవి తనిఖీ చేశారు. కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో చేపడుతున్న సర్వేను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 43 మంది వ్యాధిగ్రస్థులు ఉన్నారన్నారు. ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా కుష్ఠును పూర్తిగా నిర్మూలించవచ్చన్నారు. డీపీఎంఓలు అంకయ్య, రాజేంద్రప్రసాద్, మోహన్ రావు పాల్గొన్నారు.

స్పర్శలేని మచ్చలు కుష్ఠు కావచ్చు

చిల్లకూరు: వల్లిపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె బుధవారం తనిఖీ చేసి పీహెచ్‌సీ పరిధిలో స్పర్శ లేని వారిని గుర్తించి వారికి పరీక్షలు చేశారు. ఆమె మాట్లాడుతూ సర్వేలో పలువురు స్పర్శ లేని వారిని గుర్తించారని వారికి మరోసారి పరీక్షలు చేసి కుష్ఠు ఉన్నట్లు గుర్తిస్తే వారికి మందులు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు దినేష్, ప్రసన్నరాణి, డీపీఎంఓలు అంకయ్య, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణతో అధిక దిగుబడులు

కలువాయి: జొన్న, పచ్చిశనగ పైర్లను ఆశించే తెగుళ్లు, పురుగుల నివారణకు సకాలంలో తగిన మందులు మోతాదులో వాడడం ఎంతో అవసరమని జిల్లా వ్యవసాయాధికారి జి.సుధాకర్ రాజు అన్నారు. తోపుగుంట గ్రామంలో సాగులో ఉన్న జొన్న, పచ్చిశనగ పైర్లను బుధవారం ఆయన పరిశీలించారు.

ప్రాధాన్యత వారీగా సమస్యల పరిష్కారం



నిర్వహిస్తున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

వెంకటగిరి: మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డుల్లో సమస్యల తీవ్రతను బట్టి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన కౌన్సిల్ హాల్‌లో బుధవారం కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా స్థానికుల నుంచి వచ్చిన సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ఒక్కో సచివాలయానికి రూ.20 లక్షల చొప్పున విడుదల చేస్తుందని, ఆ నిధులతో స్థానికంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. 42 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ ఆమోదించినట్లు పేర్కొన్నారు. ప్రతి కౌన్సిల్ సమావేశంలో సమస్యలను ప్రస్తావించినా అధికారులు పరిష్కారదిశగా చర్యలు తీసుకోవడం లేదని 16వ వార్డు కౌన్సిలర్ ధనియాల రాధమ్మ, 14వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య, చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్ బీవీ రమణయ్యకు వివరించారు. మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డులు వైఎస్సార్‌సీపీకి ఏకపక్షంగా ప్రజలు అధికారం ఇచ్చారని, అధికారుల వైఖరికారణంగా వార్డుల్లో ప్రజలకు సమాధానం చెప్పుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 25 మంది కౌన్సిలర్లలో 9 మంది సమావేశానికి గైర్హాజరు కాగా 16 మంది సమావేశంలో పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సహకారంతో కౌన్సిలర్లతో కలిసి మున్సిపాలిటీ అభివృద్ధికి సమష్టిగా కృషిచేస్తానని తెలిపారు. మున్సిపల్ ఆర్ఐ కోటేశ్వరరావు, టౌన్ ప్లానింగ్ అధికారి దేవేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావు పాల్గొన్నారు.

ప్రమాదాలు అరికట్టేలా చర్యలు

గూడూరు: సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విద్యుత్ ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని ఏపీఎస్పీడీసీఎల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలోని డాక్టర్ సీఆర్‌రెడ్డి ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయీస్ భవన్‌లో బుధవారం గూడూరు, నాయుడుపేట డివిజన్ స్థాయి అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ ప్రమాదాలను ఏ విధంగా అరికట్టవచ్చనే విషయాలను ఆయన వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు. అనంతరం అధికారులతో చర్చించారు. ఎస్‌ఈ బి.వెంకటసుబ్బయ్య, ఈఈలు ఇస్మాయిల్, జె.కృష్ణప్రసాద్, డీఈలు ఎల్.ప్రసాద్, కె.శ్రీనివాసులు, ఆర్ శేఖర్, ఎస్డీ ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతంగా శ్రీనివాససత్రం

కోట: కోట మండలంలోని శ్రీనివాససత్రాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా టూరిజం అధికారి భూపేంద్రరెడ్డి తెలిపారు. బుధవారం శ్రీనివాససత్రం సముద్రతీరాన్ని టూరిజం అధికారులు పరిశీలించారు.

సంక్రాంతి ఘనంగా జరుపుకోవాలి



పిల్లలపై బోగిపండ్లు వేసి ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే

నాయుడుపేట: తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగు కాకుండా సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. పట్టణంలోని నవోదయ పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు నేతలు, కరస్పాండెంట్‌లకు శాలువలు కప్పి సత్కరించి మెమెంటోలను అందజేశారు. కరస్పాండెట్ ఈశ్వరవాక పద్మనాభరెడ్డి, డైరెక్టర్ దిలీప్‌రెడ్డి, సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి సీఐ సీహెచ్ ప్రభాకర్‌రావు, కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక, ఏపీపీ ధనలక్ష్మి, నేతలు కలికి మాధవరెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి కట్టా వెంకటరమణారెడ్డి బైనా మల్లికార్జునరెడ్డి, చదలవాడ కుమార్, పేట చంద్రారెడ్డి పాల్గొన్నారు.

యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందాలి

వెంకటగిరి: యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందాలని నెహ్రూ యువకేంద్ర జిల్లా యువజన విభాగం అధికారి ఏ మహేందర్‌రెడ్డి తెలిపారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం నెహ్రూ యువకేంద్ర వెంకటగిరి బ్లాక్ ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా క్రీడాపోటీలు నిర్వహించారు. విజేతలకు కప్‌లు, ప్రసంశాపత్రాలు అందజేశారు. పీఈటీలు సుధాకర్, శ్రీను పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతపై దాడి

గూడూరు : చిల్లకూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత జయరామ్‌పై గూడూరుకు చెందిన టీడీపీ లీగల్ లాయర్ చైతన్య బుధవారం దాడి చేశాడు. బాధితుడు దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే సదరు న్యాయవాది సైతం జయరామ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం. జయరామ్ తీవ్రమైన గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

చిల్లకూరు: స్థానిక మిక్సెడ్ కాలనీలో పేకాట స్థావరంపై పోలీసులు బుధవారం దాడి చేశారు. నలుగురు జూదరులతో పాటు 4 బైక్‌లు, 5 ఫోన్లు, రూ.15,012 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ గోపాల్ తెలిపారు. దాడిలో కానిస్టేబుళ్లు భాస్కర్, రఫీ, విష్ణు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు



చింతవరంలో భోగి మంటలు

సూళ్లూరుపేట రూరల్: శ్రీహరికోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి శోభ సంతరించుకుంది. పాఠశాలలో ముగ్గులు వేసి భోగి పండుగ నిర్వహించామని హెచ్‌ఎం వెంకటేశ్వర్లు తెలిపారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: తీర ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సంక్రాంతి వేడుకల్లో భాగంగా పిల్లలు రైతుల వేషధారణలతో పాటు బోగి మంటలు వేసి పొంగళ్లు పొంగించారు. హెచ్‌ఎంలు శివసుబ్రహ్మణ్యం, సుబ్బారావు పాల్గొన్నారు.

దక్కిలి: దేవునివెల్లంపల్లి ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో సంప్రదాయాలకు అనుగుణంగా బుధవారం ముందస్తు సంక్రాంతి వేడకలను విద్యార్థులు ,అంగనవాడీ కేంద్రం చిన్నారులు ఉత్సాహంగా నిర్వహించారు.

విశ్వం పాఠశాలలో..

కలువాయి: కలువాయి విశ్వం పాఠశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. జానపద కళారూపాలతో విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది.

సైదాపురం: ఊటుకూరు, సైదాపురంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. తెలుగు సంప్రదాయాన్ని గుర్తు చేస్తూ రంగవల్లుల పోటీలను కూడా నిర్వహించారు.

దొరవారిసత్రం : పూలతోట, కల్లూరు, శ్రీధనమల్లి, తల్లంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

చిట్టమూరు: మెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.